

వ్యావహారిక భాషోద్యమానికి మూలపురుషుడు.
- గిడుగు వెంకట రామమూర్తి

# జనస్వరం

అక్షరమే ఆయుధం ✍

www. Janaswaram.com

## పాఠకులకు విజ్ఞప్తి :

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రికలో తక్కువ ఖర్చుతో ఎక్కువ పబ్లిసిటీ కొరకు అడ్వర్టయిజ్మెంట్ జన్మదిన శుభాకాంక్షలతో పాటు మరియు ఇతర అన్ని రకముల కార్యక్రమాలతో వగైరా ప్రకటనలు ఇవ్వండి. మరిన్ని వివరములకు మా మెయిల్ ఐడి janaswaramnews@gmail.com ను సంప్రదించండి.


సంపుటి : 01 సంచిక : 30 ఎడిటర్ : నరేష్ సాకే వారసంచిక ( 31-01-2021 ) పేజీలు : 6

/ janaswaramNEWS / 9642067900


## గవర్నర్ స్వయంగా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలి...
### - జనసేన, బీజేపీ జనసేన నాయకులు



న్యూస్ ( జనస్వరం ) : రాష్ట్రంలో మొదలైన పంచాయతీ ఎన్నికల ప్రక్రియను గౌరవనీయ గవర్నర్ గారు స్వయంగా పర్యవేక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయమని జనసేన, బీజేపీ తరపున ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ బిశ్వభూషణ్ హరిచందన్ గారికి విజ్ఞప్తి చేసినట్టు జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు తెలియచేశారు. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై, పంచాయతీ ఎన్నికలపై సుదీర్ఘంగా చర్చించినట్టు చెప్పారు.

గురువారం ఉదయం జనసేన, బీజేపీ బృందం రాష్ట్ర గవర్నర్ ను కలిసింది. జనసేన పక్షాన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, పీఏసీ సభ్యులు శ్రీ కందుల దుర్గేష్ గారు, బీజేపీ నుంచి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు గారు, పార్టీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు శ్రీ కన్నా లక్ష్మీనారాయణ గారు,పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి శ్రీ మధుకర్ గారు రాష్ట్ర గవర్నర్ గారిని కలిసి పరిస్థితులను వివరించారు. అనంతరం శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మీడియాతో మాట్లాడుతూ.."రాష్ట్రంలో నెలకొన్న శాంతి భద్రతల పరిస్థితులను గవర్నర్ గారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. గతంలో నామినేషన్లు వేయకుండా అధికార పార్టీ నాయకులు అడ్డుకున్నారు. ఈసారి అలాంటి పరిస్థితి లేకుండా చూడాలని గవర్నర్ గారిని కోరాం. ఎన్నికల్లో ఏకగ్రీవాలకు ప్రోత్సహకాలు ఇవ్వడం సహజమే. దాన్ని మేము ఆహ్వానిస్తాం. అయితే ప్రభుత్వం ప్రలోభపెట్టి, భయపెట్టి ఏకగ్రీవాలు చేసే విధంగా కుట్ర పన్నుతున్నట్టు కనబడుతోంది. ఇటీవల మంత్రులు, ప్రభుత్వ పెద్దలు జారీ చేసిన ప్రకటనలు, ( మిగతా 3 లో )

## కాపులతో పాటు సామాజికంగా వెనకబడినవారు శాసించే స్థాయికి ఎదగాలి - శ్రీ పవన్ కళ్యాణ్ గారు



న్యూస్ ( జనస్వరం ) : కాపులతోపాటు ఆర్థికంగా, సామాజికంగా అణగారిన అన్ని వర్గాలు యాచించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఆకాంక్షించారు. 1930 నుంచే కాపు కులంలో విభజించు, పాలించు సిద్ధాంతం మొదలయ్యిందని, అది ఈ రోజుకీ కొనసాగుతోందన్నారు. కాపులకు రాజకీయ సాధికారిత వచ్చిన రోజు... మిగిలిన అన్ని వెనుకబడిన కులాలకు విముక్తి లభిస్తుందని చెప్పారు. బీసీ కులాలకు ఇబ్బంది లేకుండా కాపుల న్యాయమైన డిమాండ్లను జనసేన పార్టీ బలంగా ముందుకు తీసు కెళ్తుందన్నారు. కాపులు ఎదుర్కొంటున్న సమస్యలు, కాపు రిజర్వేషన్ అంశాలపై కాపు సంక్షేమ సేన ప్రతినిధులు శ్రీ పవన్ కళ్యాణ్ గారిని మంగళగిరి పార్టీ కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. కాపు సంక్షేమ సేన అధ్యక్షులు శ్రీ చేగొండి హరిరామ జోగయ్య గారు నేతృత్వంలోని బృందంతో సమావేశమయ్యారు.

అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ “కులం అనేది మనం ఎంచుకునేది కాదు. మన ప్రమేయం లేకుండా మనం పుట్టింది. తూర్పుగోదావరి జిల్లాలో పర్యటిస్తున్నప్పుడు రెల్లి కులంవారి అవస్థలు చూసి ( మిగతా 5 లో )

## నర్సీపట్నంలో జనసేన పార్టీ పూర్తిస్థాయి నిర్మాణం : రాజన్న వీర సూర్య చంద్ర



నర్సీపట్నం ( జనస్వరం ) : నర్సీపట్నం నియోజకవర్గ సమన్వయకర్త రాజన్న వీర సూర్య చంద్ర సమక్షంలో మాకవరపాలెం మండలం గంగవరం పంచాయితీ సీతాన అగ్రహారం గ్రామం ముఖ్య నాయకులు మంగరాజు రమణ రాజు ఆధ్వర్యంలో టిడిపి మరియు వైసీపీ పార్టీ నుండి 50 మంది జనసేన పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు తమ గోడు విన్నవించుకున్నారు. మా తాతలు తండ్రులు కాలం నుండి గ్రామ అభివృద్ధి బాటలో ఎప్పుడూ కూడా వివక్ష చూపుతున్నారని పార్టీలు మారిన అధికారం మారిన మా బ్రతుకు ఎప్పుడు ఒకేలా ఉందని పార్టీలో చేరుతున్న కార్యకర్తలు అన్నారు. సరైన వీధిలైట్లు లేవని స్మశాన వాటిక లో కనీసం బోరు సౌకర్యం లేదని అంతేకాకుండా మంచినీటి సౌకర్యం కూడా పూర్తి స్థాయిలో లేదని, వివరించారు. అంతే కాకుండా డ్రైనేజీ వ్యవస్థ మరింత అధ్వానంగా ఉందని మా ఊరి ప్రజలు ఆవేదన ఇలాంటి సమస్యలపై గళం విప్పుతున్న మా జనసైనికుల వెంట మేం నిలబడాలి అనుకున్నాం అని వివరించారు. అందుకనే ఈ రోజు జనసేన పార్టీలో చేరడం జరిగిందని తెలియజేశారు.

## పెనుగొండ నియోజకవర్గంలో జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం



అనంతపురం ( జనస్వరం ) : అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గంలో రొద్దం, సోమందేపల్లి, పెనుకొండ, పరిగి, గోరంట్ల మండలాలకు చెందిన జనసేన కార్యకర్తలతో జనసేన పార్టీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యులు చిలకం మధుసూదన్ రెడ్డి గారు, రాయలసీమ సంయుక్త కమిటీ కన్వీనర్ & అనంతపురం ఇంచార్జ్ శ్రీ.టి.సి.వరుణ్ గారు మరియు ఆకుల ఉమేష్ గారు రాయలసీమ సంయుక్త కో కన్వీనర్ సమావేశమై కార్యకర్తలు నాయకులతో రాబోవు ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. అలాగే బిజెపి, జనసేన కలిసి పెనుకొండ నియోజక వర్గంలో పెనుకొండ కోటపై జెండాను ఎగురవేయాలని అందుకు ప్రతి కార్యకర్త నాయకులు కృషి చేసి గెలుపే లక్ష్యంగా స్థానిక ఎన్నికల్లో పని చేయాలన్నారు. రాష్ట్రంలో ఏకగ్రీవంతో హింసాత్మక చర్యలకు పాల్పడి ( మిగతా 4 లో )

## జనసేన కార్యకర్తలను ఇబ్బంది పెడితే, భరోసాగా నేనుంటాను : మాకినీడి శేషుకుమారి



పిఠాపురం ( జనస్వరం ) : పిఠాపురం రూరల్ మండలం మల్లం గ్రామం అంబేద్కర్ నగర్ కు చెందిన వైయస్సార్ సిపి పార్టీ నుండి జనసేన పార్టీలో చేరిన కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్నారని తెలిసి, ధైర్యం చెప్పి భరోసా కల్పించిన పిఠాపురం ఇంచార్జ్ మాకినీడి శేషుకుమారి గారు. ఇంకొద్ది మందికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యువకులకు జనసేన పార్టీ నాయకురాలు మాకినీడి శేషకుమారి చేతుల మీదుగా క్రికెట్ కిట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారి ఆశయ సాధనకు పిఠాపురం జనసేన నిరంతరం కృషి చేస్తుందని, జనసేన పార్టీ యొక్క సిద్ధాంతాలు ఇష్టపడి మల్లం గ్రామం నుండి ఈ మూడు రోజుల్లో 60 మంది పార్టీలోకి రావడం జరిగిందని, ఇప్పటికే పిఠాపురం ( మిగతా 4 లో )

## ఇక నుంచి సులభంగా మీరు “ జనస్వరం న్యూస్ ” అండ్రాయిడ్ ఆప్ లో చదువుకోవచ్చు.




జనస్వరం న్యూస్ ఆప్ ను జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు శ్రీ తమ్మినేని శివ శంకరరావు గారు మరియు పర్యావరణవేత్త శ్రీ బొలిశెట్టి సత్య నారాయణ గారు విశాఖపట్నం జనసేన పార్టీ ఉత్తరాంధ్ర కార్యాలయం నందు ప్రారంభించడం జరిగింది.

గూగుల్ ప్లే స్టోర్ నందు ‘ janaswaram NEWS ’ అని సెర్చ్ చేసి ఆప్ డౌన్లోడ్ చేసుకోండి. అన్ని మూలల జరిగే జనసేన న్యూస్ చదవండి.

## సంపాదకీయం

# పంచాయితీ వ్యవస్థ - విధులు - మన బాధ్యత



దేశానికి పల్లెలు జీవధారా సదృశాలు. దేశ ఆర్థిక ప్రగతికి పల్లెలు పట్టుకొమ్మలు. దేశ సౌభాగ్యానికి, సౌభ్రాతృత్వానికి, సహజీవనానికి పల్లెలు కాణాచులు, ఆదర్శాలు, రైతు దేశానికి వెన్నెముక వంటి వాడని మహనీయులు పేర్కొన్న మాటలు అక్షర సత్యాలు. గ్రామాలు బాగుంటేనే దేశం బాగుంటుంది. పంచాయితీ అభివృద్ధి అంతా మన చేతుల్లోనే ఉంది. పార్టీలకతీతంగా ఎన్నికలు జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్ లో గ్రామాల్లో పంచాయితీ ఎన్నికల హడావిడి మొదలయింది. ఒకసారి ఎన్నికలు ఎలా జరుగుతాయి ? ఎవరు పోటీ చేయొచ్చు ? అధికారాలు ఎలా ఉంటాయి వాటి గురించి క్లుప్తంగా తెలుసుకుందాం.

### పంచాయితీ ఎలా ఏర్పడింది ? :

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1959 అక్టోబరు 11న నాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ మహబూబ్‌నగర్ జిల్లా షాద్‌నగర్‌లో మొదటి పంచాయతీ సమితిని లాంఛనంగా ప్రారంభించారు. అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి. మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రవేశపెట్టిన రాష్ట్రాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రెండోది. ఆ తర్వాత అశోక్ మెహతా సిఫారసులను అనుసరించి 1986లో అప్పటి ముఖ్యమంత్రి ఎన్.టి రామారావు పంచాయతీ వ్యవస్థను రద్దుచేసి, మండల పరిషత్ విధానాన్ని ప్రవేశపెట్టారు. మండల పరిషత్ వ్యవస్థ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1987 నుంచి అమల్లోకి వచ్చింది. తర్వాత కొన్ని కమిటీలు చేసిన సిఫారసులు, 73వ రాజ్యాంగ సవరణ చట్టం 1992 ఆధారంగా 1994లో నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని రూపొందించారు. ఈ చట్టం 1994 మే 30 నుంచి అమల్లోకి వచ్చింది.

### గ్రామసభ :

ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య పారదర్శకతను, బాధ్యతాయుతమైన పరిపాలనను ఇనుమడింపజేసేదే గ్రామసభ. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి గ్రామసభకు సర్పంచ్, సర్పంచ్ లేనప్పుడు ఉపసర్పంచ్ అధ్యక్షత వహిస్తారు. గ్రామ పంచాయతీ సరిహద్దు లోపల సభ్యులకు అనుగుణంగా సూర్యోదయం తర్వాత సూర్యాస్తమయంలోపు గ్రామసభ సమావేశాన్ని ఎప్పుడైనా నిర్వహించవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం గ్రామసభను సంవత్సరానికి నాలుగుసార్లు (జనవరి 2, ఏప్రిల్ 14, జులై 1, అక్టోబరు3) తప్పనిసరిగా నిర్వహించాలి. అయితే అవసరాన్ని బట్టి గ్రామసభను ఎన్నిసార్లయినా సమావేశపరచవచ్చు. కనీసం 50 మంది లేదా కనీసం 10% మంది సభ్యులు (ఏది ఎక్కువైతే అది) సభను ఏర్పాటు చేయమని లిఖితపూర్వకంగా కోరినట్లయితే సర్పంచ్ తప్పనిసరిగా సమావేశాన్ని ఏర్పాటు చేయాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం గ్రామసభ నిర్వహణకు కోరం నిర్ణయించలేదు. గ్రామ సభలో ప్రతి గ్రామ ఓటరూ పాల్గొని తమ సమస్యలను, అభ్యంతరాలను తెలియజేయవచ్చు.

### పోటీ చేయడానికి అర్హతలు :

పరిశీలన నాటికి అభ్యర్థి వయస్సు 21 ఏళ్లు పూర్తయి ఉండాలి. పోటీ చేసే గ్రామ పంచాయతీ ఓటరు జాబితాలో తప్పని సరిగా ఓటరుగా నమోదై ఉండాలి. ఒక వ్యక్తి ఇద్దరు కంటే ఎక్కువ పిల్లలు ఉంటే ఎన్నికలలో పోటీ చేయడానికి వీలు లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, స్థానిక సంస్థల్లో ఉద్యోగం చేస్తున్న వారు పోటీకి అర్హులు కారు. పోటీ చేస్తున్న వ్యక్తిపై నేరారోపణపై శిక్షపడి దోషిగా నిర్ధారిస్తే పోటీ చేయడానికి అనర్హుడు అవుతాడు.

### పంచాయితీ సంస్థలు ఏం చేస్తాయంటే ? :

ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని కలిగిస్తాయి. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తాయి. ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రజలకు భాగస్వామ్యం కల్పిస్తాయి. స్థానిక సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కార మార్గాలను అన్వేషిస్తాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన పరిపాలనా భారాన్ని తగ్గిస్తాయి.

### గ్రామ సభ :

గ్రామంలోని ఓటర్లందరూ గ్రామ సభలో సభ్యులుగా ఉంటారు. గ్రామ పంచాయతీకి గ్రామసభ ప్రాతిపదికగా పనిచేస్తుంది. గ్రామసభ గ్రామ పంచాయతీకి శాసన శాఖగా పనిచేస్తుంది. ప్రత్యక్ష ప్రజాస్వామ్యానికి గ్రామసభను ప్రాతిపదికగా పేర్కొనవచ్చు. గ్రామ పంచాయతీ గ్రామసభకు సమష్టి బాధ్యత వహిస్తుంది. గ్రామాభివృద్ధికి అవసరమైన విధానాలను గ్రామసభ రూపొందిస్తుంది. గ్రామ సభ సంవత్సరానికి రెండుసార్లు సమావేశం కావాలి. ఒక సమావేశానికి మరొక సమావేశానికి మధ్యకాలం 6 నెలలు మించకూడదు. ఒకవేళ సంవత్సరానికి రెండుసార్లు గ్రామసభను ఏర్పాటు చేయకపోతే సర్పంచ్ తన పదవిని కోల్పోతారు.

### ఆర్థిక వనరులు :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమకూర్చే నిధులు ఇంటిపన్ను, నీటి పన్ను, అడ్వర్టైజ్ పన్ను, సంతలు, మార్కెట్లపై పన్ను అద్దెలు,అమ్మకాలద్వారాలభించేఆర్థికవనరులు. రాష్ట్ర ప్రభుత్వం వసూలు చేసిన కొన్ని పన్నులను పంచాయతీలకు జమ చేయవచ్చు. రాష్ట్ర శాసన సభ ప్రత్యేక శాసనం ద్వారా కొన్ని అంశాలకు సంబంధించి, పన్నులు విధించి, వసూలు చేసే అధికారాన్ని పంచాయతీలకు బదలాయించవచ్చు. దాతలు సమకూర్చే విరాళాలు. ఈ విధంగా గ్రామ పంచాయితీ ఆర్థిక వనరులను సమకూర్చుకుంటుంది.

### గ్రామసభ - విధులు :

గ్రామ పంచాయతీకి సంబంధించిన వార్షిక పరిపాలనను పరిశీలించడం. ఆడిట్ నివేదికలను పరిశీలించడం, ఆమోదించడం. కొత్తగా పన్నులు విధించడానికి లేదా ప్రస్తుతం ఉన్న పన్నులను పెంచడానికి ప్రతిపాదనలు చేయడం. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం. గ్రామసభలో చేసిన తీర్మానాలకు గ్రామపంచాయతీ సముచిత ప్రాధాన్యాన్ని ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం పేర్కొంది.

### సర్పంచ్ అధికారాలు - విధులు :

సర్పంచ్ గ్రామ పంచాయతీకి రాజకీయ అధిపతి. గ్రామ పంచాయతీ, గ్రామసభ సమావేశాలకు అధ్యక్షత వహిస్తారు. గ్రామ పంచాయతీకి ప్రథమ పౌరుడిగా వ్యవహరిస్తారు. నెలకొకసారి గ్రామ పంచాయతీ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. 6 నెలల కొకసారి గ్రామసభ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. గ్రామ పంచాయతీ వార్షిక ఖాతాలను ప్రతి సంవత్సరం ఆడిట్ చేయిస్తారు. గ్రామ పంచాయతీ రికార్డులను తనిఖీ చేస్తారు. పంచాయతీ సభ్యుల అనర్హతలను జిల్లా పంచాయతీ అధికారికి తెలియజేస్తారు. గ్రామ పంచాయతీ పరిధిలోని ఏ అధికారి నుంచైనా ఎలాంటి సమాచారాన్నైనా సర్పంచ్ పొందగలరు. పంచాయతీ కార్యదర్శిపై పరిపాలనా పరమైన నియంత్రణ ఉంటుంది.

మనదేశంలోని స్థానిక స్వపరిపాలనా సంస్థల పని తీరును ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం నిర్మల్ గ్రామీణ పురస్కార్ అవార్డులను ప్రవేశపెట్టింది. A. ఉత్తమ గ్రామ పంచాయతీ - 7 లక్షల రూపాయలు B. ఉత్తమ మాధ్యమిక వ్యవస్థ - 15 లక్షల రూపాయలు C. ఉత్తమ జిల్లాపరిషత్ - 25 లక్షల రూపాయలు. ఈ పారితోషికాలను ఆ సంస్థల అభివృద్ధికి వినియోగించాలి.

### వార్డు సభ్యులు :

గ్రామాన్ని జనాభా ప్రాతిపదికపై వార్డులుగా విభజిస్తారు. ప్రతి వార్డు నుంచి ఒక సభ్యుడు రహస్య ఓటింగు పద్ధతిన ఐదేళ్ల కాలానికి ఎన్ను కుంటారు. షెడ్యూల్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు, స్త్రీలకు సీట్లు కేటాయింపు ఉంది. పార్టీ రహితంగా ఎన్నికలను నిర్వహిస్తారు. ఒక సభ్యుడు ఒకటి కంటే ఎక్కువ వార్డుల నుంచి పోటీ చేయడానికి వీల్లేదు. ప్రతి గ్రామ పంచాయతీలో సర్పంచ్‌తో కలిపి కనిష్ఠంగా 5, గరిష్ఠంగా 21 మంది వరకు సభ్యులు ఉంటారు. వార్డుల విభజన గ్రామ జనాభాను బట్టి కింది విధంగా ఉంటుంది.

### సర్పంచ్ - పదవీకాలం :

సర్పంచ్ పదవీకాలం సాధారణంగా 5 సంవత్సరాలు. గ్రామ సభను సకాలంలో నిర్వహించని సర్పంచ్ తన పదవిని కోల్పోతారు. ఈ విధంగా పదవిని కోల్పోయినట్లయితే, పదవిని కోల్పోయిన తేదీ నుంచి ఒక సంవత్సరం పాటు ఏవిధమైన ఎన్నికల్లో పోటీచేయకుండా అనర్హతలకు గురవుతారు. సర్పంచ్, ఉప సర్పంచ్‌లు అధికార దుర్వినియోగానికి పాల్పడినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం వారిని పదవి నుంచి తొలగిస్తుంది. వీరు 2 సంవత్సరాల వరకు తిరిగి ఆ పదవులకు పోటీ చేయరాదు. గ్రామ పంచాయతీ అకౌంట్లను ఆడిట్ చేయించని సర్పంచ్ తన పదవిని కోల్పోతారు. సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే వీల్లేదు. ఎన్నికలకు సంబంధించిన నేరాలకు పాల్పడినందుకు ఎవరైనా శిక్షకు గురైతే, శిక్ష విధించిన రోజు నుంచి పంచాయతీరాజ్ చట్టంలోని సెక్షన్ - 233 ప్రకారం 6 సంవత్సరాల వరకు ఎన్నికల్లో పోటీచేయరాదు. సర్పంచ్ తన రాజీనామాను గ్రామ పంచాయతీకి పంపాలి. ఏదైనా కారణం వల్ల గ్రామ పంచాయతీకి పంపే వీలు లేకపోతే సర్పంచ్ తన రాజీనామాను జిల్లా పంచాయతీ అధికారికి పంపాలి.

### సర్పంచ్‌ల రిజర్వేషన్లు :

2013, జులైలో జరిగిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాల రిజర్వేషన్ల కోసం రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకున్నారు. బీసీ వర్గాల రిజర్వేషన్ల కోసం జిల్లాను యూనిట్‌గా తీసుకున్నారు. మొత్తం సర్పంచ్ పదవుల్లో 50% స్త్రీలకు రిజర్వు చేయాలి. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికి వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలి. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన సీట్లలో 1/3వ వంతు సీట్లను ఈ వర్గాల మహిళలకు కేటాయించాలి.

### పంచాయతీరాజ్ ఎందుకు? :

వనరుల పంపిణీలను మెరుగుపరచడానికి. ప్రభుత్వ పనుల్లో స్థానికులు పాల్గొనేలా చేయడానికి. గ్రామీణ ప్రజల దైనందిన అవసరాలను మేలైన పద్ధతిలో తీర్చడానికి. స్థానికంగా అధికంగా ఉద్యోగాలు కల్పించడానికి. పేదరిక నిర్మూలన కార్యక్రమాలను అమలు చేయడానికి పంచాయితీ రాజ్ ఉపయోగపడుతుంది.

మనలో చాలా మంది యువతకు పంచాయితీ ఎన్నికల్లో నిలబడాలని ఉంటుంది. కానీ సరైన అవగాహన లేక, స్థానిక ఇతర పార్టీ నాయకుల ఒత్తిళ్ళ వల్ల మధ్యలోనే ఆగిపోతుంటారు. మీరే సర్పంచ్ గా గెలిచి మీ గ్రామాన్ని మీరే అభివృద్ధి చేసుకునే గొప్ప అవకాశం మీ చేతుల్లోనే ఉంది. కావున రాజకీయంగా, ఒక నాయకుడిగా ఎదగాలనుకునే ప్రతి ఒక్కరికీ ఈ ఎన్నికలు ఒక గొప్ప అవకాశం. ఉపయోగించుకోండి.

By
చంద్ర శేఖర్
@ChandrasekharJSP

## గవర్నర్ స్వయంగా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలి...

( మొదటి పేజీ తరువాయి )

ఇచ్చిన స్టేట్ మెంట్లను గవర్నర్ గారి వద్ద ప్రస్తావించాం. అందుకు సంబంధించిన కాపీలు కూడా అందచేశాం. ఆన్ లైన్ లో నామినేషన్ స్వీకరించే ప్రక్రియ తీసుకురావాలన్న విషయాన్ని గవర్నర్ గారి దృష్టికి తీసుకువెళ్లాం.భారతీయ జనతా పార్టీ, జనసేన కలసి ఈ ఎన్నికల్లో యువతకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించాం. ఈసారి యువత ఎక్కువ సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికల ప్రక్రియను ఓ పండుగలా ముందుకు తీసుకువెళ్లాలి. ప్రభుత్వ దౌర్జన్యాలకు, ప్రభుత్వంలో ఉన్న పెద్దలు అహంకారంతో చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నాం. జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు కోరిన విధంగా యువతను పెద్ద ఎత్తున బరిలోకి దింపే విధంగా చర్యలు తీసుకుంటాం. కుల ధ్రువీకరణ పత్రాలు, బకాయిలకు సంబంధించిన క్లియరెన్స్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు. వాలంటీర్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని అధికార పార్టీ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారు. నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారు. ప్రజాస్వామ్యంలో ఈ విదమైన కుట్రలను ప్రతి ఒక్కరు ఖండించాలి. అధికార యంత్రాంగం, ప్రభుత్వంలోని అన్ని వ్యవస్థలు ఎన్నికల కమిషన్ కి సహకరించాలి. నివర్ తుపాను వల్ల నష్టపోయిన రైతాంగానికి సరైన రీతిలో పరిహారం అందలేదన్న విషయాన్ని కూడా గవర్నర్ గారికి వివరించాం.పెట్టుబడి కూడా దక్కకపోగా అప్పుల పాలైన రైతులని ఆదుకోవాలని సహేతుకమైన పరిహారం కోసం డిమాండ్ చేసినా ప్రభుత్వం నుంచి స్పందన రాకపోవడంతో ఛలో అసెంబ్లీకి పిలుపు ఇచ్చిన విషయాన్ని శ్రీ పవన్ కల్యాణ్ గారు గవర్నర్ గారికి తెలియచేయమన్నారు. ఆ వివరాలను సవివరంగా గవర్నర్ గారి ముందు ఉంచాం" అన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సోము వీర్రాజు గారు మాట్లాడుతూ "గత ఎన్నికల్లో ప్రభుత్వం అనేక ఘర్షణలను ప్రోత్సహించింది. జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో చాలా మంది ఆసుపత్రి పాలయిన పరిస్థితి నెలకొంది. అధికార పార్టీ దౌర్జన్యాలకు చాలామంది గాయాల పాలయ్యారు. వైసీపీ కార్యకర్తలు బిజీపీ, జనసేన కార్యకర్తలను అనేక చోట్ల ఇబ్బందులకు గురి చేసిన సందర్భాలు ఉన్నాయి. కొన్ని జిల్లాల్లో అత్యధిక సంఖ్యలో జెడ్పీటీసీలు ఏకగ్రీవం అవడం చూశాం. ఈసారి అలాంటి పరిస్థితులు పునరావృతం కాకూడదన్న ఉద్దేశంతో గవర్నర్ గారిని కలిసి పరిస్థితులను వివరించాం. నామినేషన్ ప్రక్రియ దగ్గర నుంచి గతంలో జరిగిన అంశాల ఆధారంగా ప్రభుత్వం సజావుగా వ్యవహరించే విధంగా ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరడం జరిగింది.

ఆలయాలపై దాడుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తోంది. ముందుగా సి.బి.సి.ఐ.డి. వేయడం తర్వాత సిట్ వేయడం.. ఇప్పటి వరకు సిట్ నుంచి ఎటువంటి స్పందన లేకపోవడం చూస్తున్నాం. విచారణ వేగవంతంగా చేయడం లేదు. జాతీయత ఆధారంగా, హిందూత్వం ఆధారంగా ముందుకు వెళ్తున్న బీజేపీ, మిత్రపక్షం కార్యకర్తల్ని నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్న సందర్భాల్లో ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టింది. సామాజిక మాధ్యమాల్లో పోస్టులపై సుప్రీం కోర్టు మార్గదర్శకాలను కూడా కాదని వైసీపీ ప్రభుత్వం కేసులు పెడుతూ సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తోంది. అసలు ఈ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా అని ప్రశ్నిస్తున్నాం. ఆలయాలపై జరుగుతున్న దాడుల వ్యవహారంలో బీజేపీ పాత్ర ఉందని చెప్పడం నీతిబాహ్యమైన చర్య. అధికార పార్టీయే మతతత్వాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజా ధనంతో చర్చిలు కడుతున్నారు. చర్చి ఫాదర్లకు జీతాలు ఎందుకు ఇస్తున్నారు. మతమార్పిడిలు ప్రోత్సహించమనా? దీనిపై ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డి గారు సమాధానం చెప్పాలి" అన్నారు.

## రామచంద్రపురం నియోజకవర్గంలో స్థానిక ఎన్నికల గురించి జనసేన పార్టీ, బీజేపీ పార్టీ సంయుక్త సమావేశం



తూర్పు గోదావరి ( జనస్వరం ) : రామ చంద్రపురం నియోజకవర్గం జనసేనపార్టీ ఇంచార్జ్ శ్రీ పోలిశెట్టి చంద్రశేఖర్ గారు, బారతీయ జనతా పార్టీ అమలాపురం పార్లమెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇళ్ళ వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. గ్రామ పంచాయతీ సర్పంచులను గ్రామ ప్రజల సమక్షంలో పంచాయతీ అభివృద్ధికి తోడ్పడే అభ్యర్థులను జనసేన బిజేపి ఇరు పార్టీలు పోటీకి సిద్ధంగా ఉన్నాయని అన్నారు. దానిలో భాగంగా జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ అసెంబ్లీలో గల ప్రతిగ్రామ మును సందర్శించి ఉమ్మడి అభ్యర్థులును ఎంపిక చేసి ఉమ్మడిగా బరిలో సిద్ధంగా ఉన్నామని ఈ కోణంలోనే రాబోయే స్థానిక ఎన్నికలలో గట్టి పోటీ ఇచ్చి ప్రతి అభ్యర్థిని గెలిపించుకోవడానికి దిశానిర్దేశం, సూచనలు చేయడం జరిగింది.

## నెల్లూరు సుందర నగరమా 'చెత్త' నగరమా..? — జనసేన నేత కేతంరెడ్డి



నెల్లూరు ( జనస్వరం ) : నెల్లూరు నగరాన్ని సుందర నగరంగా తీర్చి దిద్దుతామని చెబుతున్న ప్రభుత్వ పెద్దలు,కార్పొరేషన్ అధికారులు నెల్లూరును చెత్త నగరంగా మారుస్తున్నారని జనసేన నెల్లూరు జిల్లా నాయకులు కేతంరెడ్డి వినోద్ రెడ్డి విమర్శించారు..నగర నియోజకవర్గంలోని, బారకాస్, కలెక్టరేట్, చిన్న బజార్, పెద్ద బజార్, ములుముడి బస్టాండ్ సెంటర్ పరిసర ప్రాంతాలలోని చెత్త కుండీల నిర్వహణను ఆయన పరిశీలించారు.. ఈ సందర్భంగా కేతంరెడ్డి మాట్లాడుతూ రేషన్ సరుకుల పంపిణీ కోసం 500 కోట్లు పెట్టి 9200 వాహనాలను కొనుగోలు చేసిన ప్రభుత్వం, కార్పొరేషన్ పరిధిలో చెత్తను తొలగించేందుకు మాత్రం సరైన వాహనాలను కొనుగోలు చేయట్లేదని అన్నారు. కాంట్రాక్టు పద్ధతిలో పని చేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సకాలంలో జీతాలు కూడా చెల్లించట్లేదని, అందువలన పనిలో నాణ్యత లోపిస్తుందని తెలిపారు.. రోజూ చెత్తను తీస్తున్నామని చెబుతున్న రోడ్లపై చెత్త అలానే ఉందని.. అధిక శాతం చెత్త కుండీలు పూర్తిగా పాడైపోయాయని, ఇనుప కుండీలు తుప్పు పట్టి పడిపోతే, ప్లాస్టిక్ కుండీలు పగిలి పోయి చెత్త రోడ్లపై స్వైర విహారం చేస్తుందని తెలియ చేశారు.. ఆ చెత్తను, కుక్కలు, ఆవులు చెల్లా చెదురుగా చేయడంతో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని, ఈ చెత్త నిర్వహణ అద్వానంగా మారడంతో దోమల బెడద తీవ్రం అవుతోందని అన్నారు.. వెంటనే కార్పొరేషన్ అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని, లేని పక్షంలో ప్రజల కోసం జనసేన పోరు బాట పడితుందని తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పావుజెన్ని చంద్ర శేఖర్ రెడ్డి,కాకు మురళి రెడ్డి,శ్రీకాంత్ యాదవ్, హేమంత్, వెంకట్, నాగ ప్రకాష్, మహేష్, సుధీర్, సమీర్, రవి, కోటేశ్వరరావు, వినోద్, తదితరులు పాల్గొన్నారు.



జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చి, పవన్ కళ్యాణ్ గారి ఆశయాల కోసం గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించుకునేందుకు కృష్ణా జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గం వత్సవాయి మండలం లింగాల గ్రామంలో జనసేన పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన పీట్ల లక్ష్మమ్మ గారు... ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ సిద్ధాంతాలు నచ్చాయని అందుకే జనసేన పార్టీ తరుపున పోటీ చేయడానికి నిర్ణయించుకున్నాను అన్నారు.

## పాణ్యంలో శ్రీ చింతా సురేష్ బాబు గారి సమక్షంలో జనసేన పార్టీలోకి చేరికలు



కర్నూలు (జనస్వరం): పాణ్యం నియోజవర్గం కల్లూరు మండలం లక్ష్మీపురం గ్రామంలో 30 మంది యువకులు జయాకర్ గారు మరియు వారి మిత్రబృందం, రాయలసీమ పార్లమెంటరీ కమిటీ సభ్యులు మరియు కర్నూలు & పాణ్యం నియోజకవర్గల ఇంచార్జ్ శ్రీ చింతా సురేష్ బాబు గారి సమక్షంలో జనసేన పార్టీలోకి చేరారు. ఆయన మాట్లాడుతూ రాజకీయం డబ్బుతో ముడిపడిన వ్యవస్థ అని రాజకీయలవైపు కన్నెత్తి చూడలంటేనే భయపడేవారిని సైతం ఎంతో మంది యువకులకు ఆవకాశం కల్పించిన పార్టీ జనసేన అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే యువతలో ప్రశ్నించేతత్వం రావాలని అప్పుడే అవినీతి జరగకుండా పారదర్శకంగా అభివృద్ధి పనులు సక్రమంగా జరుగుతాయని తెలిపారు. నేటి వ్యవస్థ మార్పుకోసం జరుగుతున్న ఉద్యమాల్లో యువతరమే సింహాభాగంగా సాగుతుందని భావి భారత నిర్మాణం యువత చేతుల్లోనే ఉందని గుర్తుచేశారు. దేశానికి యువత ప్రధాన సంపద బలమైన ఆయుధం లాంటి వారని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం నియోజకవర్గం నాయకులు Y.బజారి, శ్రీనివాస్ రెడ్డి, B.సుధాకర్, K.భాస్కర్, కోడుమూరు నియోజకవర్గం నాయకులు C.లక్ష్మన పాల్గొన్నారు.

## గుంతకల్ లో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం




గుంతకల్ ( జనస్వరం ) : జనసేన పార్టీ అధ్యక్షులు గౌ శ్రీ పవన్ కళ్యాణ్ గారి సేవ స్ఫూర్తితో నేడు జనసేన పార్టీ నాయకులు అరికేరి జీవన్ కుమార్ ఆధ్వర్యంలో గుంతకల్లు నియోజకవర్గంలోని "అనురాగ వృధా ఆశ్రమం" లో అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ 72వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నేడు దేశా అభివృద్ధికి దోహదపడిన "వయోవృద్ధులు" మధ్య "గణతంత్ర దినోత్సవం" జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు. అలాగే భావితరాలకు మన వయోవృద్ధులు ద్వారా మన రాజ్యాంగం మనకు కలిగించిన ప్రయోజనాలను వాళ్లకు తెలియపరిచే విధంగా ముందుకు తీసుకొని వెళ్ళాలి అన్ని కోరుకుంటున్నాము. మరి ముఖ్యంగా భారత రాజ్యాంగం నిర్మించి, అమలులోకి రావటానికి కృషీ చేసిన ఎందరో గొప్ప మహనీయలుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు హెన్రీ పాల్, విజయ్ కుమార్, ఫిరోజ్, సోహిల్ తదితరులు పాల్గొన్నారు.

## పెనుగొండ నియోజకవర్గంలో జనసేన కార్యకర్తల ఆత్మీయ సమావేశం

( మొదటి పేజీ తరువాయి )

వైసిపి ప్రభుత్వం చేస్తుందని ఇంకా ఆటలు సాగవని కేంద్ర బలగాలను తెప్పించి రాష్ట్ర ఎన్నికల అధికారి రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు మంచి చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో వైసిపీ, టీడిపి పని అయిపోయిందని రాబోవు స్థానిక ఎన్నికల్లో బీజెపి, జనసేన పార్టీ విజయం తథ్యం అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు సురేష్, కుమార్, ఎర్రిస్వామి, జుబేర్, చిలమతూర్ వెంకటేష్, మహేష్, రాజేష్, శివ, రమేష్, సురేష్, హరి, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## పెందుర్తి నియోజకవర్గంలో జనసేన పార్టీలోకి భారీగా చేరికలు



పెందుర్తి ( జనస్వరం ) : విశాఖపట్నం జిల్లా పెందుర్తి నియోజవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు మేరకు, జనరల్ సెక్రెటరీ శ్రీ తమ్మిరెడ్డి శివశంకర గారి సూచన మేరకు గొరపల్లి, చింతలగ్రహారం పంచాయతీల్లో సర్పంచ్ అభ్యర్థుల నివాసంలో రాబోయే పంచాయతీ ఎలక్షన్ లో అభ్యర్థులు గెలుపు మేరకు ప్రణాళికలు, సూచనలు చర్చించడం జరిగింది. చింతలగ్రహారం గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి సంతోష్ సతీమణి సుగుణ వారి ఆధ్వర్యంలో జనసేన పార్టీలోకి చేరికలు జరిగాయి. గొరపల్లి పంచాయతీలో మోహన్ స్వరూప్ నివాసంలో వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మంచి వ్యక్తులను ఈ గ్రామంలో పవన్ కళ్యాణ్ గారు సిద్ధాంతాలకు అనుగుణంగా మా వంతు ప్రయత్నం చేస్తామని అన్నారు. గ్రామాలు బాగుంటే దేశాలు బాగుంటాయి, పవన్ కళ్యాణ్ గారు వెనకాల అడుగులో అడుగు వేస్తూ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వం బలోపేతానికి మా వంతు కృషి చేస్తామని చెప్పడం జరిగింది. కార్యక్రమంలో కార్పొరేటర్ అభ్యర్థులు శ్రీకాంత్ గారు, మధు గారు, వీర మహిళలు పార్వతి గారు మీనాక్షి గారు ఇంద్రాణి గారు, మండల నాయకులు రమేష్, శ్రీను, అప్పారావు, చైతన్య, సాయి, సతీష్ మరియు జన సైనికులు పాల్గొన్నారు.

జనస్వరం న్యూస్ యొక్క ఈ - వార పత్రిక నందు మీరు కూడా ఏదైనా ఒక అంశంపై స్పష్టంగా ఒక ఆర్టికల్ రాయగలరా ? ఆ రాసిన వాటిని మేము సంపాదకీయం కాలమ్ నందు ప్రచురిస్తాము.

సంప్రదించండి :

Whatsapp : 9642067900

mail id : janaswaramnews@gmail.com

## అగ్రవర్ణాల పేదలకు (EWS) 10% రిజర్వేషన్స్ అమలు చేయాలి : ఆళ్ళగడ్డ జనసేన పార్టీ డిమాండ్



ఆళ్లగడ్డ ( జనస్వరం ) : అగ్రకులాలలోని పేదలకు కేంద్ర కేటాయించిన 10% శాతం ప్రభుత్వం (EWS) రేజర్వేషన్లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమల్లోకి తీసుకోరావాలని ఆళ్ళగడ్డ జనసేన పార్టీ నాయకుడు మైలేరి మల్లయ్య డిమాండ్ చేసారు. అయన మాట్లాడుతూ మన దేశ ప్రధాని నరేంద్ర మోడీగారు మంచి మనసుతో అగ్రవర్ణాలైన బ్రాహ్మణ, వైశ్య, కాపు(బలిజ), రెడ్డి, కమ్మ, క్షత్రియ, వెలమ కులాలలోని పేదలకోసం బిసి మైనారిటీ ఎస్సి,ఎస్టీ సోదరులకు ఉన్నటువంటి రిజర్వేషన్స్ నష్టం కలగకుండా నరేంద్ర మోడీ గారు కల్పిస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి గారు అమలు చేయకపోవటం అగ్రవర్ణాల పేదలు విద్య ఉద్యోగాల్లోనూ రాకీయాల్లోను నష్టపోతున్నారని ముఖ్యంగా అగ్రవర్ణాల పేదల్లో కాపులు ఎక్కువ నష్టపోతున్నారని అన్నారు. ఆళ్ళగడ్డ నియోజకవర్గంలో అత్యధిక జనాభా కలిగిన కాపుల ఓట్లతో గెలిచిన స్థానిక ప్రజా ప్రతినిధులు ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర ప్రభుత్వం మీద ఒత్తిడి చేసి అగ్రవర్ణాల పేదలకు రిజర్వేషన్స్ కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులూ వెంకట సుబ్బయ్య రాజారామ్ విజయ్ పాల్గొన్నారు.

## అక్రమంగా అరెస్ట్ అయి విడుదల అయిన 36 మంది దివీస్ బాధితులను కలిసిన జనసేన నాయకులు



తుని ( జనస్వరం ) : తూర్పు గోదావరి జిల్లా తుని సమీపంలోని కొత్తపాకల గ్రామంలో దివీస్ కర్మాగారాన్ని వ్యతిరేకిస్తూ జైలు పాలైన 36 మంది ఉద్యమకారులు జైలు నుంచి విడుదలవడం నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. ఈ నెల 9వ తేదీన ఆ ప్రాంతంలో పర్యటించి, అక్కడి వారికి భరోసాగా బహిరంగ సభ నిర్వహించినప్పుడు బాధితుల ఆవేదన, ఆక్రందన, నిస్సహాయతలను స్వయంగా చూశాను. జైలు పాలైన తమ వారి కోసం అక్కడి మహిళలు కన్నీరు మున్నీరై విలపించిన హృదయ విదారక దృశ్యాలు నా గుండెల్లో ఇంకా పచ్చిగానే మిగిలి ఉన్నాయి. దివీస్ కర్మాగారం విడుదల చేసే కాలుష్యం తమ జీవితాలను హరించేస్తుందన్న భయాందోళనలతో నిరసన తెలిపిన వారిలో 36 మందిని అరెస్టు చేసి జైలులో పెట్టడం గ్రామస్తుల్లో మరింత భయాందోళనలకు కారణమైంది. ఆ రోజు కొత్త పాకల గ్రామంలోని సభలో నేను ముందుగాకోరింది కూడా తక్షణం 36 మందిని విడుదల చెయ్యమనే... ఎట్టకేలకు వారందరికీ బెయిలు రావడానికి సహకరించిన ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డి గారికి, బెయిల్ మంజూరు చేసిన గౌరవ హైకోర్టుకు జనసేన పార్టీ తరఫున కృతజ్ఞతలు. ఇదే విజ్ఞతతో వారిపై పెట్టిన కేసులు పూర్తిగా ఎత్తివేయాలని, దివీస్ కర్మాగారం చుట్టు పక్కల గ్రామాల వారి విజ్ఞాపనలను సానుకూలంగా పరిష్కరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ జగన్ రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను అని పవన్ కళ్యాణ్ గారు తెలిపారు. బెయిల్ పై విడుదల అయిన వారిని నేడు కొత్తపాకల ప్రాంతానికి వెళ్లి వారితో మాట్లాడి, మద్దతు ప్రకటించిన జనసేన పార్టీ PAC సభ్యులు, కాకినాడ పార్లమెంట్ ఇంచార్జ్ పంతం నానాజీ గారు, తెలగంశెట్టి.వెంకటేశ్వర రావు గారు, మణికుమార్ గారు, శేషుగారు, బాలాజీగారు, సత్య ప్రసాద్ గారు, శ్రీను గారు, శివగారు మరియు స్థానిక జనసైనికులు పాల్గొన్నారు.

## గాజువాక నియోజకవర్గం 88 వ వార్డులో జనసైనికుల ఆత్మీయ సమావేశం



పెందుర్తి ( జనస్వరం ) : గాజువాక నియోజకవర్గం, 88 వ వార్డుదువ్వాడ సెక్టర్ 1 గ్రామ యందు వార్డు గౌరవ అధ్యక్షులు ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమంపై జనసైనికుల ఆలోచనలు స్వీకరించడంతో పాటు క్రియాశీల ఐడిని పార్టీకి కష్టపడుతున్న వారిలో ఒకరైన టెంటు సురేష్ కుమార్ ఇవ్వడానికి ఏకగ్రీవంగా అంగీకారం తెలపడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కార్పొరేటర్ అభ్యర్థి వబ్బిన జనార్ధన శ్రీకాంత్ గారు మాట్లాడుతూ ఇది ఒక బాధ్యత గా తీసుకొని అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గారి ఆలోచనలు జన సైనికులే జనసేన పార్టీ బలం అనే నినాదంతో వారికి ఆపదలో ఉన్నప్పుడు ఆరోగ్యరీత్యా 50 వేల రూపాయలు అనుకోకుండా జనసైనికునీ కోల్పోతే ఆ కుటుంబానికి భరోసాగా 5 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ ని ఇవ్వడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో మరింతగా పవన్ కళ్యాణ్ గారి నాయకత్వాన్ని బలపరిచే విధంగా మనందరం కృషి చేయాలని కోరడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో దువ్వాడ మురళి, సూర్యనారాయణ, మంగళ పాలెం హనుమంత రావు, జగ్గరాజు పేట అశోక్, చలం, చిన్నారావు, దువ్వాడ జనసైనికులు, మరియు పెందుర్తి నియోజకవర్గ అజనగరి, ఈ గంగవరం, వెదుల్లు నరవ జన సైనికులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తలను ఇబ్బంది పెడితే, భరోసాగా నేనుంటాను : శేషుకుమారి

( మొదటి పేజీ తరువాయి )

నియోజకవర్గంలో ప్రతి గ్రామంలోనూ క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభమైందని అన్నారు. రాబోయే కాలంలో జనసేన పార్టీ యొక్క అభివృద్ధికి కృషి చేస్తానని, నాకు సహకరిస్తున్న ప్రతి ఒక్క జన సైనికుడికి రుణపడి ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జడ్పీటీసీ అభ్యర్థి ఊట నానిబాబు, ఎంపిటిసి అభ్యర్థి రాసంశెట్టి కన్యకరావు, యండ్రపు శ్రీనివాస్,బండా జయ బాబు, కట్టగపూడి అశోక్, కోలంక ఎంపిటిసి అభ్యర్థి కేటీనీడి గౌరీ నాగలక్ష్మి, గాది గోపి, మద్రి దొరబాబు, రాంబాబు, రండా వీరబబాబు, గొల్లపల్లి వీరబాబు, రవి, కోలా ప్రసాద్, పినిశెట్టి శ్రీనివాస్, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

## అవనిగడ్డ నియోజకవర్గంలో స్థానిక ఎన్నికలు పోరులో జనసేన పార్టీ పోటీకి సిద్ధం



అవనిగడ్డ ( జనస్వరం ) : కృష్ణా జిల్లా అవనిగడ్డ నియోజకవర్గం, అవనిగడ్డ ప్రధాన కేంద్రంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయం నందు స్థానిక పంచాయతీలు ఎన్నికలు గురించి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 6 మండలాలు జనసైనికులు హాజరు అవ్వటం జరిగింది. పంచాయతీ ఎన్నికలలో అవనిగడ్డ మండలంలోని 10 గ్రామ పంచాయతీలకు మరియు మిగిలిన 5 మండలాలు కలిపి మొత్తం 91 గ్రామపంచాయతీలలో సర్పంచ్ అభ్యర్థులును, అన్ని పంచాయతీలలో వార్డు మెంబర్స్ ను పోటీలో పెట్టడం జరుగుతుంది. అధికార వైస్సార్సీపీ, టీడీపీ పార్టీలకు ధీటుగా అభ్యర్థులను ఎన్నికలలో పోటీ పెట్టి ఎక్కువ పంచాయతీ సర్పంచ్ మరియు వార్డు నంబర్స్ గెలుచుకుంటాం అని అన్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు కృషి చేస్తాము అనీ సమావేశంలో నిర్ణయం తీసుకోవటం జరిగింది. సమావేశం అనంతరం సర్పంచ్ గా పోటీ చేసే అభ్యర్థులు నుండి అర్జీలు తీసుకోవటం జరిగింది. రెండు మూడు రోజుల్లో అన్నీ పంచాయతీలలో పోటీచేసే అభ్యర్థులు నుండి సమాచారం తీసుకోని నియోజకవర్గ ఇంచార్జి శ్రీ ముత్తంశెట్టి కృష్ణారావు గారి సమక్షంలో అభ్యర్థులు జాబితా ప్రకటించటం జరుగుతుంది. అన్ని గ్రామపంచాయతీలు ఎక్కువుగా యువత ముందుకు రావటం చాలా సంతోషంగా ఉంది. గ్రామాల అభివృద్ధి కోసం పవన్ కళ్యాణ్ గారి స్ఫూర్తితో నియోజకవర్గ ఇంచార్జి ముత్తంశెట్టి కృష్ణారావు గారి సారథ్యంలో ఇంటి ఇంటికీ తిరిగి అభ్యర్థులును గెలిపించు కుంటాం అనీ ఏకగ్రీవంగా తీర్మానం చెయ్యటం జరిగింది.

## జనసేన ప్రెస్ నోట్స్

### కాపులతోపాటు సామాజికంగా వెనకబడినవారు శాసించే స్థాయికి ఎదగాలి

( మొదటి పేజీ తరువాయి )

అట్టడుగు వర్గాల వారికి అండగా ఉండాలని రెల్లి కులాన్ని స్వీకరించాను. పొలిటికల్, సోషల్ ఫిలాసఫీని సంపూర్ణంగా అధ్యయనం చేసి రాజకీయాల్లోకి వచ్చాను. ఏదైనా మాట మాట్లాడితే కులం అంటగట్టేస్తారనే భయం నాకు లేదు. ప్రతి కులం ప్రతినిధులు నా దగ్గరకు వచ్చి వారి సమస్యలు చెప్పుకొన్నప్పుడు.. నేను పుట్టిన కులం నా దగ్గరకు వచ్చి సమస్యలను విన్నవించుకోవడం తప్పేమి కాదు. దానికి కులం అంటగడతారనే భయం అవసరం లేదు. నా మనసు, ఆలోచన ప్రజలకు తెలుసు. నేను అన్ని కులాలు, మతాలు, ప్రాంతాలకు చెంది నవాడిని. ప్రతి కులంలో వెనకబాటు తనం గురించి మాట్లాడటానికి ఏ మాత్రం సంకోచించను.

#### శ్రీ దామోదరం సంజీవయ్య గారిని గుర్తుంచుకోవాలి :

1891 సంవత్సరంలో బ్రిటీష్ ప్రభుత్వం కులాల ఆధారంగా జనాభా లెక్కలు మొదలు పెట్టడంతో ఈ రిజర్వేషన్ల ప్రక్రియ మొదలయ్యింది. రాజ్యాంగం ఏర్పడి, మద్రాసు రాష్ట్రం నుంచి విడిపోయే వరకు కాపు, బలిజ, తెలగ, ఒంటరి కులాలు బీసీల్లోనే ఉండేవి. ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన శ్రీ నీలం సంజీవరెడ్డి కులాలను బీసీ జాబితా నుంచి తప్పించారు. తర్వాత శ్రీ దామోదరం సంజీవయ్య గారు రిజర్వేషన్లు పునరుద్దరించారు. కాపులు దళితవర్గం నుంచి వచ్చిన గొప్ప నేత, ముఖ్యమంత్రిగా చేసిన శ్రీ దామోదరం సంజీవయ్య గారిని గుర్తుంచుకోవాలి. ఆ తరవాత కొన్ని రాజకీయ శక్తుల కుయుక్తుల వల్ల బీసీ రిజర్వేషన్ కొనసాగలేదు. ఈ సమయంలోనే కాపు కులంలో విభజించు, పాలించు అనే సిద్ధాంతం మొదలైంది. అది ఈ రోజుకి కొనసాగుతూనే ఉంది. తూర్పు కాపులు, మున్నూరు కాపులు అని విడదీశారు. ఇప్పటికీ విడదీస్తూనే ఉన్నారు. కాపు రిజర్వేషన్ అంశాన్ని ఎవరూ ఇప్పటి వరకు ముందుకు తీసుకెళ్లలేకపోయారు. చంద్రబాబు గారు కాపులు ఓసీలా, బీసీలా అనే మీమాంశలో పడేస్తే.. జగన్ రెడ్డి గారు కాపులకు రిజర్వేషన్ ఇవ్వడం కుదరదని చెప్పేశారు. ముందుగా కాపుల్లో చలనం వచ్చి, మథనం జరిగితే తప్ప రిజర్వేషన్ అంశాన్ని ముందుకు తీసుకెళ్లలేము.

#### అట్టడుగు వర్గాలను నలిపేస్తున్నారు:

నాకు స్ఫూర్తినిచ్చిన వ్యక్తుల్లో రామ్ మనోహర్ లోహియా గారు ఒకరు. ఆయన్ను అపారంగా గౌరవిస్తాను. ఆయన రాసిన భారతదేశంలో కులాలు అనే పుస్తకం నన్ను బలంగా హత్తుకుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కులాలకు వెనకబాటుతనం, కాపుల గురించి ఆయన ప్రస్తావించిన విధానం, మిగతా కులాలను కలుపుకొని ఎలా ముందుకు వెళ్లాలని ఆయన చెప్పిన విధానం నన్ను లోతుగా అధ్యయనం చేసేలా చేసింది. రాజకీయంగా శాసించే శక్తులు, చట్టాలను చేతుల్లోకి తీసుకున్న కొంతమంది వ్యక్తులు అట్టడుగు వర్గాలను నలిపేస్తున్నారు. కాపులకు సాధికారిత వచ్చిన రోజున దళితులు, బీసీలు మిగత వెనుకబడిన కులాలకు వీళ్లందరి నుంచి విముక్తి లభిస్తుందని లోహియా గారు ఆ పుస్తకంలో రాశారు.

#### కాపుల్లో 80 శాతం మంది దుర్భర స్థితిలో ఉన్నారు :

తెలంగాణ రాష్ట్రంలో ఈడబ్ల్యూఎస్ ను అమలు చేస్తుంటే ఇక్కడ మాత్రం తీసేశారు. చిరంజీవి, పవన్ కళ్యాణ్, హరిరామ జోగయ్య వంటి కొంతమంది వ్యక్తులను చూసి ఆ కులానికి రిజర్వేషన్ అవసరం లేదనుకున్నారేమో? కాపు కులంలో 15 నుంచి 20 శాతం మందిని పక్కన పెడితే 80 శాతం మంది దుర్భర పరిస్థితుల్లో బతుకుతున్నారు. కాపులు బలపడకూడదని తూర్పు కాపులుగా, తెలంగాణలో మున్నూరు కాపులుగా కొన్ని దశాబ్దాల కిందటే విడదీశారు. కాపు, ఒంటరి, బలిజ కులాల మధ్య తగదాలు పెట్టారు. రాజకీయ శక్తులు నిరంతరంగా చేస్తున్న దాడులను అందరూ గుర్తించాలి. బలమైన ఐక్యత తీసుకొచ్చే ప్రక్రియ జరగాలి. ఏడు దశాబ్దాల నుంచి పోరాటం చేస్తున్న ఎందుకు వెనకబడిపోయామో కాపుల్లో ఆత్మపరిశీలన జరగాలి. రాజ్యాధికారాన్ని చేజిక్కుంచుకునే బలమైన సమూహం ఉండి కూడా రాజ్యాధికారాన్ని శాసించే కొన్ని శక్తులకు ముడిసరుకుగా ఉపయోగపడుతున్నాం.

#### సంఘీభావం తెలిపిన వారిపై కేసులు అలానే ఉన్నాయి :

అధికారం అనేది ఎవరూ మనకి పిలిచి ఇవ్వరు. మనమే దానిని చేజిక్కుంచుకునే స్థితిలో ఉండాలి. టీటీడీ బోర్డులో కాపులకు స్థానం ఇవ్వలేదని హరిరామ జోగయ్య గారు తెలిపారు. హక్కుల కోసం పోరాటం చేసేటప్పుడు క్రమ పద్ధతిలో విధివిధానాలు ఉండాలి. తుని అంటే అందరికి రైలు దుర్ఘటనే గుర్తొస్తుంది. ఆ దుర్ఘటన వల్ల కాపుల సహేతుకమైన డిమాండ్ మరుగునపడిపోయింది. భవిష్యత్తులో అలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాలి. తుని రైలు దుర్ఘటనలో నమోదైన కేసులను జగన్ రెడ్డి గారి ప్రభుత్వం కొట్టేసింది. అయితే తుని ఘటనకు సంఘీభావంగా వివిధ జిల్లాల్లో నిరసన తెలిపిన వారిపై ఇంకా కేసులు నడుస్తునే ఉన్నాయి. వాటిని కూడా ఎత్తేయాలి.

భారతదేశంలో కులాలను పక్కన పెట్టి రాజకీయం చేయలేము. కులాలను అర్థం చేసుకొనే రాజకీయం చేయాలి. ఒక కులాన్ని భుజం మీద పెట్టుకొని ఊరేగే పరిస్థితి లేకుండా... ఆర్థికంగా, సామాజికంగా వెనకబడిన కులాలను గుర్తించి వారిని అన్ని కులాలతో సమతుల్యం ఏర్పడేలా చేయాలి. కాపులు బలోపేతం అవ్వడం అంటే బీసీలను బలహీనులను చేయడం కాదు. వారికి రావాల్సినహక్కులనుతిరిగితెచ్చుకోవడం. కాపుల వెనుకబాటు తనం, అసంతృప్తిని మనస్ఫూర్తిగా అర్థం చేసుకున్నవాడిగా చెబుతున్నాను... బీసీలకు ఇబ్బంది లేకుండా కాపుల న్యాయమైన డిమాండ్లను బలంగా ముందుకు తీసుకెళ్తాన"ని హామీ ఇచ్చారు. చిరంజీవి గారు జనసేనలోకి వస్తున్నారా అని విలేకర్లు ప్రశ్నించగా శ్రీ పవన్ కల్యాణ్ గారు సమాధానమిస్తూ "అన్నయ్యగా చిరంజీవి గారు తమ్ముడు అభివృద్ధిని కోరుకొంటారు. అన్నయ్య గారి ఆశీస్సులు ఉంటాయి. పార్టీలోకి వస్తారా అనేది ఇప్పుడే చెప్పలేను" అన్నారు.

#### కాపు ముద్ర వేయడం ఇష్టంలేకే ఇన్నాళ్లు జనసేనను సంప్రదించలేదు: శ్రీ హరి రామ జోగయ్య గారు :

కాపు సంక్షేమ సేన జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు, మాజీ మంత్రి శ్రీ చేగొండి హరిరామ జోగయ్య గారు మాట్లాడుతూ "కాపు సంక్షేమ సేన ఏ పార్టీకి సంబంధించిన సంస్థ కాదు. మేము ఏ నాయకుడికీ అనుయాయులం కాదు. కాపుల అభ్యున్నతి కోసం, ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న డిమాండ్ల పరిష్కారం కోసం కాపు సంక్షేమ సేన ఏర్పాటు చేశాం. మా డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచాం. ముఖ్యమంత్రి గారికీ, అన్ని రాజకీయ పార్టీలకు లేఖలు రాశాం. కేవలం ఒక్క జనసేన పార్టీకి మాత్రమే కుల ముద్ర ఎక్కడ పడుతుందోనన్న భయంతో ఇన్నాళ్లు దూరంగా ఉన్నాం. శ్రీ పవన్ కల్యాణ్ గారు కలగచేసుకుంటేనేగానీ డిమాండ్స్ సాధించలేమన్న నిర్ణయానికి వచ్చాం. కాపు ముద్ర పడినా పర్వాలేదు మాకు న్యాయం జరిగితే చాలు అన్న ఉద్దేశంతో మా సమస్యలు మీ దృష్టికి తీసుకువచ్చాం. మా డిమాండ్లు పరిశీలించి కాపులకు న్యాయం చేయమని ప్రభుత్వానికి సిఫార్సు చేయాలని కోరుతున్నాం.

ఒక పేద కులం, అన్ని రకాలుగా వెనుకబడి ఉన్న కులం కోరికగా ప్రభుత్వం ముందు ఉంచండి. మేము ఇతర కులాల ప్రయోజనాలు కాపాడుతూ మాడిమాండ్లు పరిష్కారం అయ్యేలా చూడండి. మేము ఏ ఒక్క కులానికీ వ్యతిరేకం కాదు. రాజకీయంగా సైతం కాపులను అణగదొక్కుతున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డులో కనీసం ఒక్క కాపుకి కూడా అవకాశం ఇవ్వకపోవడమే అందుకు నిదర్శనం. కాపుల్ని కేవలం రాజకీయ లబ్ది కోసం ఉపయోగించుకోవడం మినహా ఎవ్వరూ మాకు ఉపయోగపడలేదు" అన్నారు. ఈ సమావేశంలో కాపు సంక్షేమ సేన గౌరవ అధ్యక్షులు డా.యిర్రింకి సూర్యారావు, కన్వీనర్ శ్రీ చందు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీ సత్యశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### ఎన్ ఆర్ ఐ జనసేన టీమ్ కు శ్రీ పవన్ కళ్యాణ్ గారు అభినందనలు...

ఎన్.ఆర్.ఐ. జనసేన టీమ్ క్షేత్రస్థాయిలో పార్టీ కార్యక్రమాలకు అండగా నిలవడం అభినందనీయంగా ఉందని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు చెప్పారు. గురువారం ఉదయం హైదరాబాద్ లో పార్టీ చేపడుతున్న కార్యక్రమాలకు ఎన్.ఆర్.ఐ. జనసేన టీమ్ అందిస్తున్న సహకారంపై చర్చించారు.

డొక్కా సీతమ్మ ఆహార శిబిరాల నిర్వహణ, కోవిడ్ పరిస్థితుల్లో చేపట్టిన సేవా కార్యక్రమాలు, ఆక్సిజన్ సిలెండర్ల వితరణ... ఇలా పలు కార్యక్రమాల్లో ఎన్.ఆర్.ఐ. జనసేన టీమ్ స్పందించి తమ వంతు తోడ్పాటునిచ్చింది. జనసేన పార్టీ కోశాధికారి శ్రీ ఎ.వి.రత్నం గారు ఇందుకు సంబంధించిన వివరాలను పార్టీ అధ్యక్షులకు తెలియచేస్తూ, ప్రకాశం జిల్లాలో అధికారపక్షం వేధింపులవల్ల ఆత్మహత్య చేసుకున్న జనసైనికుడు శ్రీ వెంగయ్య నాయుడు కుటుంబానికీ ఎన్నారై జనసేన టీమ్ అందించిన సహాయాన్ని వివరించారు. ఇందుకు పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు ఎన్నారై జనసేన టీమ్ కు అభినందనలు తెలియచేశారు.



## జనసైనిక్ పంచ్

శ్రీనివాస్ కుసుమపూడి ( జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి )

» ఏకగ్రీవాలకు ప్రోత్సాహకాల సంగతి తరువాత... ముందు, గత ఏడాది పంచాయతీలకు కేంద్రం నుండి వచ్చిన నిధుల్లో ఎన్ని నిధులు పంచాయతీలకు విడుదల చేసారు, ఇతర పథకాలకు ఎన్ని నిధులు మళ్లించారు అన్నది ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేస్తే బాగుంటుంది.

» 'బలవంతపు ఏకగ్రీవాలను, మద్యం-డబ్బు పంపిణీ చేసారంటూ పెట్టే తప్పుడు కేసులను'... పంచాయతీ ఎన్నికల్లో జనసేన పార్టీ, బీజేపీ శ్రేణులు ముఖ్యంగా ఎదుర్కోవాల్సింది ఈ రెంటినీ.

### ప్రధాన ఆలయాల నిర్వహణ... ఆస్తుల పరిరక్షణపై కమిటీల ప్రక్రియ ప్రారంభం...

రాష్ట్రంలో హిందూ ఆలయాల నిర్వహణలోను, ఆస్తుల పరిరక్షణలో అక్రమాలు చోటు చేసుకొంటున్నాయి. ఆలయ సంప్రదాయాలు, ఆస్తుల నిర్వహణను పరిశీలన చేసేందుకు జనసేన పార్టీ షాడో కమిటీల ఏర్పాటుకు ముగ్గురు సభ్యులతో ఒక బృందాన్ని పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు నియమించారు.

తిరుమల ఆలయంతోపాటు దేవాదాయ శాఖ పరిధిలో ఉన్న 11 మల్టీ జోన్ కేటగిరీలోని ప్రధాన ఆలయాలపై షాడో కమిటీలు పరిశీలన చేసి భక్తిపూర్వకంగా పర్యవేక్షిస్తాయి. ఈ కమిటీలకు సభ్యులను ఎంపిక చేసే బాధ్యతను ముగ్గురు సభ్యులతో కూడిన బృందానికి అప్పగించారు. పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు డా.పసుపులేటి హరిప్రసాద్ (తిరుపతి), పార్టీ అధికార ప్రతినిధులు శ్రీ పరుచూరి భాస్కరరావు (విశాఖపట్నం), శ్రీ పోతిన వెంకట మహేష్ (విజయవాడ) ఈ కమిటీలో ఉంటారు. సింహాచలం, అన్నవరం, ద్వారకా తిరుమల, విజయవాడ కనకదుర్గమ్మవారి ఆలయం, పెనుగంచిప్రోలు, శ్రీకాళహస్తి, శ్రీశైలం, కాణిపాకం, కసాపురం ఆంజనేయస్వామి, విశాఖపట్నం కనకమహాలక్ష్మి ఆలయం, మహానంది ఆలయాలకు కమిటీలకు తగిన సభ్యులను గుర్తించి అందుకు సంబంధించిన నివేదికను పార్టీ అధ్యక్షులకు అందచేస్తారు.

## పెద్దమలపురం గిరిజనులు ప్రధానమైన సమస్య గ్రామాలను ITDI లో కలపాలని పోరాటం : జనసేన నాయకులు



తూర్పు గోదావరి ( జనస్వరం ) : ప్రత్తి పాడు మండలం, శంఖవారం మండలం, రౌతులపూడి మండలం, పెద్దమలపురం గిరిజనులు ప్రధానమైన సమస్య వాల గ్రామాలను ITDI లో కలపాలని పోరాటం చేస్తున్నారు. వారి సమస్యలను 10 రోజులు కిందట పవన్ కళ్యాణ్ గారు దృష్టికి తీసుకెళ్లమని జనసేన నాయకుల వద్దకు రావడం జరిగింది. జనసేన నాయకులు మెడిశెట్టి సూర్యకిరణ్ గారు, కరణం సుబ్రహ్మణ్యం (బాబీ) గారు, తుమ్మల రామలింగేశ్వరావు గారు, గాబు సుభాష్ గారు, చిన్న బాబీ గారు శమంగి యేసు, రాజు, రెడ్డి స్వామి అక్కడకి వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరిగింది. వారి సమస్యను పవన్ కళ్యాణ్ గారు దృష్టికి తీసికెళ్తామని బాబీ గారు, హామీ ఇవ్వడం జరిగింది. జనసేన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చినా ముందుగా స్పందించి పరిష్కారం చెప్పేది ఒక్క జనసేన మాత్రమే అని ఆయన అన్నారు. పార్టీలతో, కులాలతో మతాలతో సంబంధం లేకుండా అందరికి సమన్యాయం చేసేది ఒక్క జనసేన మాత్రమే అని చెప్పారు. కరోనా కష్టకాలంలో జనసేన అధినేత శ్రీ పవన్ కళ్యాణ్ గారి పిలుపు మేరకు జనసేవ కార్యక్రమం ద్వారా ఎంతో మందికి సేవలు చేశామని చెప్పారు. ఈ సమస్యను ఉధృతం చేసేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## రేషన్ సరఫరా కోసం వేలకోట్ల ప్రజాధనం నిర్వీర్యం చేస్తున్న వైసీపీ ప్రభుత్వం : కువైట్ జనసేన నాయకులు కంచన శ్రీకాంత్




కువైట్ ( జనస్వరం ) : ఆంధ్ర రాష్ట్రంలో రేషన్ సరుకులు ఇంటింటికి పంచేందుకు చిన్న వ్యానుల కోసం వేల కోట్లు ఖర్చు చేశారు. రేషన్ సంచుల కోసం 750 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం, ఇక ఆ వాహనాల కోసం ఎన్ని వేల కోట్లు ఖర్చు చేసిందో అర్థం చేసుకోవచ్చు. ఆ వ్యానులు నెలలో మూడు రోజులు పని చేస్తే మిగతా 27 రోజులు మూలాన పడి ఉంటాయి. ఇలాంటి వాటికోసం ఇన్ని వేల కోట్ల ప్రజాధనాన్ని నిర్వీర్యం చేయడం చూస్తుంటే ప్రభుత్వ అసమర్థత తెలుస్తోందన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో పౌరులు నెలలో ఒకరోజు రేషన్ సరుకులు ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న డీలర్ షాపు కి వెళ్ళి సరుకులు తీసుకోలేని సోమరితనంగా లేరు.ప్రజాధనాన్ని వైసీపీ కాంట్రాక్టర్లకే ముట్టజెప్పి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారు. ఈ విషయాన్ని ఆంధ్ర ప్రజలు తెలుసుకోవాలన్నారు. ఇన్ని వేల కోట్లను ఇలా వృధా చేసేకంటే పరిశ్రమల కోసం వెచ్చించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. గతంలోపార్టీరంగులకోసం 1300కోట్లువెచ్చించి ప్రజాధనాన్ని వృధా చేశారని గుర్తు చేసారు. ఇకనైనా ప్రజలు మేల్కొని వైసీపీ నాయకులు చేస్తున్న మోసాలను గుర్తించి స్థానిక ఎన్నికల్లో ప్రభుత్వ వ్యతిరేకత చూపించాలని కోరారు.

## ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న విద్యార్థినికి భీమవరం జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ చినబాబు గారి చేతుల మీదుగా రూ. 20,000 ఆర్థిక సహాయం



భీమవరం ( జనస్వరం) : భీమవరంలో విశ్వనాథుల అంజలి అనే విద్యార్థినికి ఐసెట్ లో 2 వేల లోపు మంచి ర్యాంకు వచ్చింది. డా. CSN డిగ్రీ & పీజీ కాలేజ్ లో MCA సీటు వచ్చింది. కానీ, అమ్మాయి OC క్యాటగిరీ అవడం వలన ఫీజు రీయింబర్స్‌మెంట్ వచ్చే అవకాశం లేదు. చదువులో టాపర్ అయినా, ఆర్థికంగా వెనుకబాటుతనంతో ఇక్కడితో చదువు మానేయ్యాలనుకుంది. ఈ విషయం తెలుసుకున్న కాలేజీ HOD లు శ్రీమతి ఉదయలక్ష్మి టేకి గ మరియు డా. సుధా గుండా గారు స్థానికంగా ఉన్న జన సైనికుడు మేడిశెట్టి రవి చంద్ర గారికి తెలియజేశారు. ఈయన వెంటనే తన స్నేహితులైన జనసైనికులకి తెలియజేసి అంజలి చదువుకి అయ్యే మొత్తాన్ని సేకరించారు. భీమవరం జనసేన ఇంచార్జ్ శ్రీ కొటికలపూడి గోవిందు ( చినబాబు ) గారి చేతుల మీదుగా అంజలికి రూ.20,000 ఆర్థిక సహాయాన్ని అందించారు. చినబాబు గారు మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వం పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసేయడం వలన చదుకోవాలనుకుంటున్న ఎంతో మంది ప్రతిభావంతులైన విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపేస్తున్నారని అన్నారు. “ ఆడపిల్ల చదువు అవనికే వెలుగు ” అన్న మాటలను గుర్తు చేస్తూ ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత చర్యలను తప్పుబట్టారు. ప్రభుత్వం చొరవ తీసుకొని ఫీజు రీయింబర్స్‌మెంట్ మీద మరొక సారి పరిశీలించాలని కోరారు. స్థానిక జనసైనికుడు మేడిశెట్టి రవిచంద్ర గారు మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎవరికి ఏం కష్టం వచ్చినా అండగా ఉండేందుకు జనసేన పార్టీ ముందుందని అన్నారు.

## ఎమ్మిగనూర్ లో జనసేన నాయకులు, మెగా ఫ్యాన్స్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



కర్నూలు ( జనస్వరం ) : గోనెగండ్లలో ఎమ్మిగనూరు మెగాఫ్యాన్స్ సేవా సమితి తాలూకా అధ్యక్షులు రాహుల్ సాగర్, గోనెగండ్ల మండల అధ్యక్షులు మాలిక్ నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. అనంతరం రాహుల్ సాగర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా చేస్తున్న సేవా కార్యక్రమాలకు గోనెగండ్ల మెగా అభిమానుల ప్రోత్సాహం మరిన్ని సేవా కార్యక్రమాలు చేసే ఉత్సాహాన్ని కలిగించేలా చేస్తున్నారన్నారు. గొప్ప గొప్ప మహనీయులను ఆదర్శంగా తీసుకొని తమ అభిమాన హీరో చిరంజీవి చేస్తున్న రక్తదానం, నేత్రదానం వంటి కార్యక్రమాలు ఎందరో జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు. చిరంజీవి చేస్తున్న సేవలను స్ఫూర్తిగా తీసుకొని వారి అభిమానులుగా మరిన్ని సేవా కార్యక్రమాలు చేద్దామని అభిమాన సేవా సమితి సభ్యులకు పిలుపునిచ్చారు.

## వెంకటాపురం గ్రామంలో క్రియాశీలక సభ్యత్వం ప్రారంభంలో పాల్గొన్న జనసేన నాయకురాలు శ్రీ కాంతి శ్రీ



ఎచ్చర్ల ( జనస్వరం ) : లావేరు మండలంలో ఎచ్చెర్ల నియోజకవర్గ జనసేన నాయకురాలు శ్రీమతి కాంతి శ్రీ గారి ఆధ్వర్యం లో వెంకటాపురం గ్రామంలో క్రియాశీలక సభ్యత్వం చేయడం జరిగింది. ఈ క్రియాశీలక సభ్యత్వం వల్ల సభ్యత్వం చేసుకున్న వారికి ఎంత ఉపయోగంమో వివరంగా చెప్పడం జరిగింది. అలాగే ఈ క్రియాశీలక సభ్యత్వం వల్ల జనసేన పార్టీ కి ఎంతమంది నిఖార్సైన జన సైనికులు ఉన్నారో పార్టీకి ఒక అంచనా వస్తుందనేది చెప్పటం జరిగింది.. జన సైనికులు చాలా ఉత్సాహంగా ముందుకు వచ్చారని కాంతి శ్రీ గారు అన్నారు. త్వరలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసైనికులు మరింత ఉత్సాహంగా పని చేస్తూ విజయాలు సాధించాలని అన్నారు. కార్యక్రమంలో లావేరు మండల నాయకుడు శ్రీ గురిజా శ్రీనివాస్ రావు గారు, లావేరు,రణస్థలం మండల MPTC అభ్యర్థులు పాల్గొన్నారు.


జన స్వరం

అక్షరమే ఆయుధం

www. Janaswaram.com

# పాఠకులకు మనవి

జనస్వరం ఈ - వార్తాపత్రిక (వార సంచిక) నందు మీ గళమైనవాణిని వినిపించాలనుకుంటున్నారా? మీనియోజకవర్గ ప్రాంతంలో జరిగిన సంఘటనలను మన వార్తాపత్రిక నందు పంచుకోవాలనుకుంటున్నారా? మీ సమస్యలను మా పత్రిక నందు విన్నవించుకోవాలని అనుకుంటున్నారా? మీ స్వరంతో ప్రజలకు మరింత చేరువ అవ్వాలంటే మాకు ఈ క్రింది వాటికి పంపించండి.

/ 9642067900

janaswaramnews@gmail.com

జనస్వరం న్యూస్ వెబ్సైట్ మరియు వార్తాపత్రిక మరింత నాణ్యమైన వార్తాప్రపంచాన్ని మీ ముందుకు తీసుకురావడానికి మీ వంతు సహాయంగా ఆర్థికంగా చేదోడుగా నిలవాలని కోరుకుంటున్నాము.

Phonepe/Googlepay

UPI id : janaswaram@ybl